క్లుప్తంగా

చలివేంద్రం ప్రారంభం



నర్సంపేట : పట్టణంలోని వీఎస్ఆర్ ఆస్పత్రి ఆవరణలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని బాధ్యులు డాక్టర్ వీఎం.జయుడు, డాక్టర్ మనోజ్‌లాల్, డాక్టర్ ఉదయ్‌సింగ్ సోమవారం ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడారు. వేసవి నేపథ్యంలో బాటసారుల దాహార్తిని తీర్చేలా చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. చలివేంద్రాన్ని బాటసారులు వినియోగించుకోవాలని కోరారు.

ప్రహరీ కూల్చివేత

పర్వతగిరి : మండలంలోని అన్నారం షరీఫ్ గ్రామంలో సర్వే నంబర్ 489లో అక్రమంగా నిర్మించిన ప్రహరీని ఎంపీఓ, స్పెషల్ ఆఫీసర్ పాక శ్రీనివాస్ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ సిబ్బంది సోమవారం పాక్షికంగా కూల్చివేశారు. కబ్జాదారుడికి నోటీసు అందజేశారు. భవిష్యత్‌లో అక్రమ నిర్మాణాలు చేపడితే నోటీసులు ఇవ్వకుండానే కూల్చివేయడంతోపాటు చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, తదితరులు పాల్గొన్నారు.

పరామర్శ



నల్లబెల్లి : మండల కేంద్రానికి చెందిన రాజకీయ నాయకుడు గుండాల మదన్‌కుమార్‌ను అతడి తండ్రి, మాజీ సర్పంచ్ నర్సయ్య ఇటీవల మృతి చెందిన క్రమంలో శాసనమండలి డిప్యూటీ చైర్మన్ డాక్టర్ బండా ప్రకాశ్ సోమవారం పరామర్శించారు. తొలుత నర్సయ్య చిత్రపటానికి ప్రకాశ్ పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లెబోయిన అశోక్, జిల్లా అధ్యక్షుడు పొన్నం మొగిలి, ఎస్ఆర్ఐ రాష్ట్ర కన్వీనర్ శానబోయిన రాజ్‌కుమార్, మత్స్య పారిశ్రామిక సహకారం సంఘం జిల్లా అధ్యక్షుడు బుస్స మల్లేశం, చీఫ్ ప్రమోటర్ పొన్నం సోమయ్య, అర్బన్ అధ్యక్షుడు బయ్య స్వామి, కార్యదర్శి రజనీకాంత్, యూత్ జిల్లా అధ్యక్షుడు అమర్‌చందర్, నాయకులు పల్లె రమేశ్, సాంబయ్య, పెండ్యాల మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

షాపూర్‌లో..



సంగెం : మండలంలోని షాపూర్‌లో పూజారి రమేశ్, కుంటపల్లిలో చిర్ర బన్నీ, మొండ్రాయిలో మాజీ సర్పంచ్ పెండ్లి కొమురమ్మ, వీఆర్ఎన్ తండాలో వాసరి అరుణ్‌కుమార్, గుగులోతు సురేశ్ ఇటీవల మృతి చెందగా బాధిత కుటుంబాలను పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పరామర్శించారు. తొలుత మృతుల చిత్రపటాలకు నివాళులర్పించారు. బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని చెప్పారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సారంగపాణి, నాయకులు కుమారస్వామి, సుదర్శన్‌రెడ్డి, సాగర్, సదానందం, బాలకృష్ణ వీరేశం, మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అంబేడ్కర్ జయంతి

నర్సంపేట : నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే మాధవరెడ్డి



వర్ధన్నపేట : నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు



గీసుకొండ : పూలమాల వేస్తున్న కుడా చైర్మన్ వెంకట్రాంరెడ్డి



రాయపర్తి : నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి దయాకర్‌రావు





సంగెం : నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే ధర్మారెడ్డి

జిల్లావ్యాప్తంగా డాక్టర్ బీఆర్.అంబేడ్కర్ జయంతి వేడుకలు సోమవారం జరిగాయి. అన్ని గ్రామాల్లో రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, పలు సంఘాల నాయకులు అంబేడ్కర్ విగ్రహాలకు, చిత్రపటాలకు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నర్సంపేట, వర్ధన్నపేట, పరకాల ఎమ్మెల్యేలు దొంతి మాధవరెడ్డి, నాగరాజు, రేవూరి ప్రకాశ్‌రెడ్డి, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, తదితర నాయకులు ప్రసంగించారు. అంబేడ్కర్ ఆశయాలను కొనసాగించాలని ఆకాంక్షించారు. అంబేడ్కర్ కీర్తి ప్రపంచ నలుమూలలా వ్యాపించిందని తెలిపారు. పలు చోట్ల పండ్ల పంపిణీ, అన్నదానం, ర్యాలీ తీశారు.

– సాక్షి నెట్‌వర్క్



నర్సంపేట : నివాళులర్పిస్తున్న రాణాప్రతాప్‌రెడ్డి



నర్సంపేట : నివాళులర్పిస్తున్న కమిషనర్ జోనా



నెక్కొండ : నివాళులర్పిస్తున్న చైర్మన్ హరీశ్‌రెడ్డి



నర్సంపేట రూరల్ : కోర్టులో..



నర్సంపేట : చెన్నారావుపేటలో..



ఖానాపురం : కొత్తూరులో..



ఖానాపురంలో..



సంగెం : కాపులకనపర్తిలో..



పర్వతగిరిలో..



గీసుకొండ : ధర్మారంలో..



దుగ్గొండి : ముద్దునూరులో..



నల్లబెల్లిలో..

పట్టణాలకు దీటుగా పల్లెలు

- నిర్దేశించిన అంశాల్లో ప్రగతి
- కొండాపూర్‌కు 14వ ర్యాంక్

నల్లబెల్లి : పట్టణాలకు దీటుగా పల్లెలు దూసుకెళ్తున్నాయి. పలు రంగాల్లో గణనీయమైన ప్రగతి సాధిస్తూ దేశంలోనే ఆదర్శంగా నిలుస్తున్నాయి. సుస్థిర అభివృద్ధి, లక్ష్యాల సాధనలో 2022–23లో మండలంలోని 11 గ్రామ పంచాయతీలు జాతీయ స్థాయిలో సత్తాచాయి. కేంద్ర పంచాయతీరాజ్ శాఖ ఇటీవల ప్రకటించిన జాబితాలో రాష్ట్రంలోని వంద పంచాయతీల్లో పది స్థానాలను సాధించాయి.

పలు అంశాలపై కేంద్రం పోటీలు..

గ్రామాల్లో జీవనోపాధుల పెంపు, పేదరిక నిర్మూలన, ఆరోగ్యం, చిన్నారులకు సౌకర్యాల కల్పన, పారిశుద్ధ్యం, పచ్చదనం, తాగునీరు, సుపరిపాలన, సామాజిక భద్రత, మౌలిక వసతుల కల్పన తదితర అంశాలపై కేంద్ర ప్రభుత్వం పోటీలు నిర్వహించింది. ఈ పోటీల్లో జిల్లా నుంచి అన్ని పంచాయతీలు పోటీపడ్డాయి. ఆయా విభాగాల్లో గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనుల వివరాలను పంచాయతీ కార్యదర్శులు ఆన్‌లైన్‌లో పొందుపరిచారు. మండల, జిల్లా స్థాయి కమిటీలు పనులను పరిశీలించాయి. ఆదర్శంగా పనులు చేసిన పంచాయతీలను గుర్తించి రాష్ట్ర స్థాయికి పంపించాయి. పరిశీలన పూర్తి చేసిన రాష్ట్రస్థాయి కమిటీ జాతీయస్థాయికి పంపించగా.. ఎంపిక పూర్తిచేసి ఇటీవల ప్రకటించారు. రాష్ట్రంలో వంద పంచాయతీల్లో మండలంలోని గ్రామాలు 11 స్థానాలు సాధించాయి.

కొండాపూర్‌కు మెరుగైన ర్యాంకు

అధికారుల తోడ్పాటు, ప్రజాప్రతినిధుల ప్రోత్సాహం, ప్రజల భాగస్వామ్యంతో కొండాపూర్ గ్రామం రాష్ట్ర స్థాయిలో టాప్–14వ ర్యాంక్ సాధించింది. అప్పటి మండల పంచాయతీ అధికారి (ఎంపీఓ) కూచన ప్రకాశ్, స్థానిక ప్రజాప్రతినిధులు 46 వేల మొక్కలు నాటి వాటికి నంబర్లు కేటాయించారు. మరో 13 ఎకరాల్లో బృహత్ పల్లె ప్రకృతి వనం ఏర్పాటు చేసి 24 వేల మొక్కలు నాటించారు. నంబర్లు కేటాయించిన మొక్కలు ఎండిపోతే వాటి స్థానంలో మళ్లీ కొత్తగా మొక్కలు నాటించి సంరక్షిస్తున్నారు. డంపింగ్ యార్డులో వర్మీకంపోస్టు తయారు చేసి మొక్కలకు ఎరువుగా వినియోగించారు. మిగిలిన వర్మీ కంపోస్టును రైతులకు విక్రయిస్తూ గ్రామ పంచాయతీకి అదనపు ఆదాయాన్ని సమకూరుస్తున్నారు. దాత సహకారంతో సోలార్‌తో పనిచేసే బోరు ఏర్పాటు చేసి మొక్కలకు నీరు అందిస్తున్నారు. మహిళా సంఘాల్లోని సభ్యులకు బ్యాంకు రుణాలు సకాలంలో అందేలా కృషి చేస్తున్నారు.



ప్లాస్టిక్ వ్యర్థాలపై వివరిస్తున్న కార్యదర్శి రజిత



విస్తార్లు కుడుతున్న మహిళలు

రాష్ట్రంలోని వంద పంచాయతీల్లో మండలంలోని గ్రామాల ర్యాంకుల వివరాలు..

గ్రామ పంచాయతీ పేరు	ర్యాంకు	గ్రామ పంచాయతీ పేరు	ర్యాంకు
కొండాపూర్	14	ముచ్చింపుల	46
ధర్మారావుపల్లి	33	మేడపల్లి	54
రాంతీర్థం	34	కన్నారావుపేట	57
లెంకాలపల్లి	41	అర్శనపల్లి	73
		రాంపూర్	82
		గుండ్లపహాడ్	92
		దస్తగిరిపల్లి	94

అధికారుల ప్రోత్సాహంతో..



గ్రామస్తుల సహకారం, అధికారుల ప్రోత్సాహంతో కొండాపూర్ గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దాం. జాతీయ స్థాయిలో రాష్ట్రంలో 14వ ర్యాంకు సాధించగలిగాం. ఇదే స్ఫూర్తితో ఏ గ్రామంలో పని చేసినా ఆ గ్రామ పంచాయతీని అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దుతా.

-నాలగిరి రజిత, కార్యదర్శి, కొండాపూర్

రజతోత్సవ సభను విజయవంతం చేయండి



గీసుకొండ : వాల్‌పోస్టర్లను ఆవిష్కరిస్తున్న మాజీ ఎమ్మెల్యే ధర్మారెడ్డి, నాయకులు

- పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

సాక్షి నెట్‌వర్క్ : ఈనెల 27న హనుమకొండ జిల్లా పరిధిలోని ఎల్కతుర్తిలో నిర్వహించనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి, పలువురు నాయకులు కోరారు. జిల్లాలోని గీసుకొండ, నర్సంపేట, చెన్నారావుపేట, ఖానాపురం, దుగ్గొండి, నెక్కొండ మండలాల్లో రజతోత్సవ సభ సన్నాహక సమావేశాలు సోమవారం నిర్వహించారు. సభకు సంబంధించిన వాల్‌పోస్టర్లను ఎమ్మెల్యే, నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గీసుకొండలో మాజీ ఎమ్మెల్యే ధర్మారెడ్డి, చెన్నారావుపేటలో సీనియర్ నాయకుడు బాల్నె వెంకన్న, నర్సంపేట మండలంలోని మహేశ్వరంలో పార్టీ మండల అధ్యక్షుడు నామాల సత్యనారాయణ, ఖానాపురం మండలంలో మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాశ్‌రావు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్, దుగ్గొండిలో నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పొన్నం మొగిలి, నెక్కొండలో పార్టీ మండల అధ్యక్షుడు సంగని సూరయ్య మాట్లాడారు. బీఆర్ఎస్ హయాంలోనే అన్ని వర్గాల ప్రజలకు సుపరిపాలన అందిందని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ అనేక మోసపూరిత హామీలతో ప్రజలను నమ్మించి ఓట్లు దండుకుని గద్దెనెక్కి స్వార్థ రాజకీయాలకు పాల్పడుతూ కాలం వెళ్లదీస్తోందని విమర్శించారు. పార్టీ ఆవిర్భవించి పాతికేళ్లు పూర్తైన సందర్భంగా భవిష్యత్ కార్యాచరణకు రూపకల్పన జరగనుందని తెలిపారు. ప్రజలు బీఆర్ఎస్ వైపు చూస్తున్నారని చెప్పారు. కార్యక్రమాల్లో ఎనుమాముల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చింతం సదానందం, మాజీ జెడ్పీటీసీలు పోలీసు ధర్మారావు, సుదర్శన్‌రెడ్డి, భానోతు పత్తినాయక్, మాజీ ఎంపీపీ జక్క అశోక్, అమీనబాద్ సొసైటీ చైర్మన్ మురహరి రవి, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ఈర్ల నర్సింహరాములు, పార్టీ మండల అధ్యక్షుడు వెంకటనర్సయ్య, సుకినె రాజేశ్వర్‌రావు, సీనియర్ నాయకులు కొమ్ము రమేశ్ యాదవ్, మారం రాము, జాటోతు రమేశ్‌నాయక్, తదితరులు పాల్గొన్నారు.

మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలి

- న్యూడెమోక్రసీ కార్యదర్శివర్గ సభ్యుడు వెంకన్న



సమావేశంలో మాట్లాడుతున్న వెంకన్న

నర్సంపేట : కేంద్ర ప్రభుత్వం మావోయిస్టు పార్టీతో శాంతి చర్చలు జరపాలని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు మండల వెంకన్న డిమాండ్ చేశారు. పట్టణంలోని ఆ పార్టీ కార్యాలయంలో నర్సంపేట డివిజన్ కార్యదర్శి ఎలకంటి రాజేందర్ అధ్యక్షతన సోమవారం నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో వెంకన్న మాట్లాడారు. కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన అనంతరం బీజేపీ ప్రభుత్వం ఛత్తీస్‌ఘడ్‌లోని లక్షల కోట్ల రూపాయల విలువైన సహజ వనరులను కార్పొరేట్ కంపెనీలకు దోచిపెట్టేందుకు ఆదివాసీలపై మారణకాండను ఉధృతం చేసిందన్నారు. ఆదివాసీలకు అండగా నిలిచే విప్లవకారులను ఎన్‌కౌంటర్ల పేరుతో హత్య చేస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తోందని చెప్పారు. 1990 నుంచి ఆపరేషన్ గ్రీన్ టైగర్స్, సల్వాజుడుం, ఆపరేషన్ కగార్, తదితర పేర్లతో సైన్యంతో ఆదివాసీలపై దాడులకు దిగుతోందని తెలిపారు. నక్సలైట్ల సమస్యను రాజకీయ, ఆర్థిక, సామాజిక సమస్యగా పరిగణించాలని సూచించారు. సమావేశంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు పంజాల రమేశ్, తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ జగదీశ్వర్, తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా అధ్యక్షుడు జనగాం కుమారస్వామి, న్యూడెమోక్రసీ జిల్లా నాయకుడు గంగుల దయాకర్, ఎంసీపీఐ(యూ) జిల్లా నాయకుడు కొత్తకొండ రాజమౌళి, డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ బాధ్యులు రమేశ్, భద్రు, సోషల్ థింకర్స్ ఫోరం బాధ్యులు రఘుపతి, జీజుల సాగర్, ఏబిటీయూసి జిల్లా ఉపాధ్యక్షుడు గోవర్ధన్ చారి, టీసీ టీచర్స్ ఫోరం బాధ్యుడు గిరగాని శ్రీనివాస్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు కల్లెపల్లి ప్రణయ్‌దీప్, పీఓడబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి చిలువేరు పూలక్క, పీవైఎల్ జిల్లా నాయకులుడు భిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.

'భూభారతి' అమలుకు సిద్ధం

రాయపర్తి : భూభారతి చట్టం అమలుకు రంగం సిద్ధమైందని మండల వ్యవసాయ అధికారి (ఏఓ) వీరభద్రం తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించిన భూభారతి చట్టంపై రైతునేస్తం ద్వారా శిల్పారామం నుంచి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌ను మండల కేంద్రంలోని రైతువేదికలో రైతులు, ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి సోమవారం ఏఓ వీక్షించారు. అనంతరం ఏఓ మాట్లాడారు. భూభారతి చట్టం అమలుతో రైతులకు, ప్రభుత్వానికి మేలు జరుగుతుందని తెలిపారు. రైతులు భూభారతిపై అవగాహన పెంచుకుని చైతన్యవంతం కావాలని సూచించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ కుందూరు రామచంద్రారెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఖాజామియా, తొర్రూరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు హామ్యా నాయక్, నాయకులు రెంటాల గోవర్ధన్‌రెడ్డి, మందాటి సుదర్శన్‌రెడ్డి, నర్సింహమూర్తి, ఏఈఓలు సాయిప్రసాద్, రాజేశ్, తదితరులు పాల్గొన్నారు.

'సమగ్రాభివృద్ధే కేంద్ర ప్రభుత్వ ధ్యేయం'

దుగ్గొండి : రాష్ట్ర సమగ్రాభివృద్ధే కేంద్ర ప్రభుత్వ ధ్యేయమని బీజేపీ మండల అధ్యక్షుడు నేదురు రాజేందర్ తెలిపారు. 'గావ్ చలో.. బస్తీ చలో' కార్యక్రమంలో భాగంగా మండలంలోని బంధంపల్లి, గోపాలపురం, స్వామిరావుపల్లి, దేశాయిపల్లి, వెంకటాపురం గ్రామాల్లో సోమవారం పలు కార్యక్రమాలు నిర్వహించారు. ఆయా గ్రామాల్లోని హనుమాన్ ఆలయాలను, గ్రామదేవతల విగ్రహాలను శుభ్రం చేశారు. అనంతరం ఇంటింటికీ తిరుగుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, చేపడుతున్న అభివృద్ధి పనులను వివరిస్తూ స్థానిక సమస్యలపై అధ్యయనం చేశారు. అనంతరం రాజేందర్ మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ఏటా భారీగా నిధులు కేటాయిస్తోందని తెలిపారు. సన్నబియ్యం పంపిణీ సైతం కేంద్ర ప్రభుత్వ కార్యక్రమమేనని చెప్పారు. కార్యక్రమాల్లో నాయకులు మోకిడె ప్రభాకర్, చెల్పూరి రాజు, జగదీశ్వర్, భాస్కర్, నాగరాజు, వంశీ, కరుణాకర్, విఘ్నేష్, శ్రీనివాస్, బాపురావు, రమణాచారి, నరేశ్, నవీన్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

పల్లెల్లో గుప్పుమంటున్న గుడుంబా

- యథేచ్ఛగా తయారీ, విక్రయాలు
- బైక్‌లపై పట్టణాలకు తరలింపు



వర్ధన్నపేట : వర్ధన్నపేట మండల, ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని పల్లెల్లో గుడుంబా గుప్పుమంటోంది. యథేచ్ఛగా తయారీ, విక్రయాలు చోటు చేసుకుంటున్న పరిస్థితి నెలకొంది. బైక్‌లపై పట్టణాలకు తరలిస్తూ అక్రమార్కులు దందా సాగిస్తున్నా కొందరు ఎక్సైజ్ శాఖ అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

స్థానిక ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో వర్ధన్నపేట, పర్వతగిరి, రాయపర్తి, సంగెం మండలాలున్నాయి. ప్రధానంగా వర్ధన్నపేట, పర్వతగిరి, రాయపర్తి మండలాల్లో తండాల్లో కొందరు గిరిజనులు గుడుంబా తయారీ, అమ్మకాలను కుటీర పరిశ్రమగా ఎంచుకున్నారంటే అతిశయోక్తి కాదు. గతంలో గిరిజనులు మాత్రమే గుడుంబా తయారీ, విక్రయాలకు పరిమితం కాగా కొంత కాలంగా ఇతర సామాజికవర్గాలకు చెందిన వ్యక్తులు సైతం గుడుంబా దందాకు పాల్పడుతూ సొమ్ము చేసుకుంటున్నట్లు తెలుస్తోంది. ఎండాకాలంలో మంచినీళ్లు దొరక్కపోయినా ఏ పల్లెకు వెళ్లినా గుడుంబా అందుబాటులో ఉంటోందన్న వ్యాఖ్యలు వినవస్తున్నాయి. ఎక్సైజ్ స్టేషన్‌కు కూత వేటు దూరంలో ఉన్న డీసీ తండా, నీలగిరి స్వామి తండా, గుబ్బేటతండా, తదితర పల్లెల్లో గుడుంబా తయారీ, విక్రయాలు జోరుగా సాగుతున్నా చర్యలు తీసుకున్న పరిస్థితి లేదు. గుడుంబాకు బానిసలుగా మారిన వ్యక్తులు ఆరోగ్యం క్షీణించి మృత్యుపాలౌతుండగా బాధిత కుటుంబాలు వీధిన పడుతున్నాయి. వ్యవసాయ బావుల వద్ద గుడుంబా తయారీ సాగుతుండగా ప్లాస్టిక్ కవర్లలో నింపి బైక్‌లపై వరంగల్, హన్మకొండ తదితర పట్టణాలకు తరలిస్తున్నారు.

పట్టణంలోనూ భారీగా విక్రయ కేంద్రాలు

వర్ధన్నపేటలో సుమారు 80కిపైగా గుడుంబా విక్రయ కేంద్రాలున్నట్లు విశ్వసనీయ వర్గాల భోగట్టా. అడుగడుగునా గుడుంబా విక్రయ కేంద్రాలు వెలియడంతో మద్యానికి బానిసలుగా మారిన వ్యక్తులు నిత్యం మత్తులో జోగుతున్నారు. అర్ధాంతరంగా మృత్యుముఖంలోకి వెళ్తూ కుటుంబ సభ్యులకు తీరని దుఃఖం మిగిలిస్తున్నారు.

చర్యలు, కౌన్సిలింగ్ కీలకం

గుడుంబా తయారీ, విక్రయదారులపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటూనే మరోవైపు బాధితులకు గుడుంబా సేవించడం వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కలిగించడం కీలకమని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఎప్పటికప్పుడు తనిఖీలు చేస్తూ గుడుంబా తయారీ, అమ్మకాలపై ఉక్కుపాదం మోపితే కొంత మేర నియంత్రించేందుకు అవకాశం ఉంది.

తనిఖీలు ముమ్మరం చేయాలి

గుడుంబా నియంత్రణ కోసం ఎక్సైజ్ అధికారులు తనిఖీల ముమ్మరం చేయాలి. తయారీ, విక్రయదారులపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలి. తద్వారానే గుడుంబా తయారీ, విక్రయాలను అరికట్టవచ్చు.

- వడ్డె శ్రీకాంత్, స్థానికుడు, వర్ధన్నపేట

అధికారులు పట్టించుకోవడం లేదు

బహిరంగంగానే గుడుంబా తయారీ, విక్రయాలు చోటు చేసుకుంటున్నా ఎక్సైజ్ శాఖ అధికారులు పట్టించుకోవడం లేదు. ఈ క్రమంలో పట్టణంలో, పల్లెల్లో గుడుంబా గుప్పుమంటోంది. అధికారులు కఠినంగా వ్యవహరించాలి.

- ఈరెల్లి శ్రీనివాస్, వర్ధన్నపేట

తనిఖీ, కేసుల నమోదు..

ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహిస్తూ పట్టుబడ్డ వ్యక్తులు కేసులపై నమోదు చేస్తున్నాం. అయినా గుడుంబా తయారీ, విక్రయాలు సాగుతున్నట్లు తెలుస్తోంది. నిందితులు ఎంతటివారైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదు. కఠినంగా వ్యవహరిస్తాం.

- ఎక్సైజ్ సీఐ స్వరూప, వర్ధన్నపేట